మృతురాలి కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ


బాధితులను ఓదార్చుతున్న ఎర్రబెల్లి

రాయపర్తి, మే 19: వెంకటేశ్వర పల్లి మాజీ సర్పంచ్ గూబ యాకమ్మ-ఎల్లయ్య పెద్ద కుమార్తె వసంత(22) శనివారం ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వసంత మృతికి గల కారణాలను తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు.

తడిచిన ధాన్యాన్ని కొంటాం: ఎమ్మెల్యే

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

ఐనవోలు, మే 19: తడిచిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కొండపర్తి ఐకేపీ సెంటర్‌లో తడిచిన ధాన్యంలో మిల్లర్ ఎక్కువ తరుగు తీస్తున్నాడని రైతులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా.. అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మండలకేంద్రానికి చెందిన సోల్తి మల్లమ్మ ఇటీవల అనారోగ్యతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట నిమ్మాని శేఖర్‌రావు, రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మధుచంద్రగౌడ్, నాయకులు బుచ్చిరెడ్డి, ఎలిషా, శంకర్‌రెడ్డి, మధుకర్, అశోక్, కుమారస్వామి ఉన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్న కూతురు

చెన్నారావుపేట, మే 19: తండ్రి అనారోగ్యంతో మరణించగా కూతురు తలకొరివి పెట్టిన హృదయ విదారకర ఘటన మండలకేంద్రంలో జరిగింది. భవన నిర్మాణ కార్మికుడు ఎదురబోయిన వీరమల్లు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మరణించాడు. అతడి కొడుకు గత ఏడాది ఆత్మహత్య చేసుకోగా, కూతురు తలకొరివి పెట్టింది.

నాణ్యమైన భోజనం అందించాలి

హనుమకొండ చౌరస్తా, మే 19: హాస్టల్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ గాదె సమ్మయ్య ఆదివారం కేయూ ఇంజినీరింగ్ కళాశాల హాస్టళ్లను సందర్శించి భోజన సౌకర్యం, హాస్టల్ సౌకర్యాలను పరిశీలించారు. వెంటనే కామన్ మెస్ సందర్శించి, విద్యార్థులతో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేస్తూ హాస్టల్ వసతులు, భోజన నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో నాణ్యత లేని టమాటాలు, అల్లంను తిరస్కరించి, నాణ్యత గల కూరగాయలు, పాలు, పెరుగు, గుడ్లు, చికెన్ సరఫరా చేయాలన్నారు. అలాగే, ఆర్ట్స్ కాలేజీ సమీపంలో ఉన్న లా హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులతో వసతులు, భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఉన్నా అడ్మినిస్ట్రేషన్ దృష్టికి తీసుకురావాలని కోరారు.

ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ చౌరస్తా, మే 19: వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వరంగల్ బాలుర ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎల్.జుమ్లా నాయక్ తెలిపారు. అభ్యర్థులు ఈనెల జూన్ 10లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు ప్రాధాన్యతాక్రమంలో ట్రేడ్స్‌ను ఎంపిక చేసుకోవాలని http://iti.telangana.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, 14 ఏళ్లు నిండిన వారు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలని, అభ్యర్థులు మనుగడలో ఉన్న సెల్ నంబర్ మాత్రమే ఇవ్వాలని, కోర్సు పూర్తయ్యేంత వరకు అదే సెల్ నంబర్‌కు సమాచారం పంపించనున్నట్లు వివరించారు.

ఎయిడ్స్ క్యాండిల్ లైట్ డే ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది

పోచమ్మమైదాన్, మే 19: ఎయిడ్స్‌తో మృతిచెందిన వారి ఆత్మశాంతి కోసం వరంగల్ కేఎంసీ వద్ద ఆదివారం రాత్రి ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరీ డే ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వరంగల్ అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ సుధార్‌సింగ్ ఆధ్వర్యంలో మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకుంటూ క్యాండిల్స్ రూపంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు నరసింహారెడ్డి, సర్వోదయ వర్డ్ మైగ్రేట్స్, వర్డ్ ట్రక్కర్స్, ఆర్ డీఎంఎం, మ్యారీ విహాన్, వైఆర్‌జికే ఎన్జీవోస్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఖానాపురం, మే 19: మండలకేంద్రంలో సోమవారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు డీఈ ఆర్ శ్రీధర్ తెలిపారు. మంగళవారిపేట ఫీడర్ మెయింటనెన్స్ వల్ల ఖానాపురం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, HAREESH KUMAR AUKARAPU, S/o. AUKARAPU RAJA CHENNA VISWESWAR, R/o. H.No. 8-11-24, R.N.T. Road, Beside Andhra Bank, Warangal, Warangal Dist.-506002, T.S., India., have Changed my name as AUKARAPU HARISH KUMAR and solemnly declare.
NTW-00

WANTED
jobs Apply Now!
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించుకోవాలి

ఇంటింటా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నర్సంపేట : ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

నల్లబెల్లి: రేలకుంటలో ప్రచారం చేస్తున్న శ్రేణులు

నర్సంపేట/నల్లబెల్లి, మే 19: వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాకేశ్‌రెడ్డికి ప్రథమ ప్రాధాన్యం ఓటు వేసి గెలిపించుకోవాలని బీఆర్ఎస్ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ నాయకులతో కలిసి ఆయన పట్టణంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ గెలిస్తేనే ప్రజలు కోరుకున్న అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గోనె యువరాజ్, బండి రమేశ్, మండల శ్రీనివాస్, హేమంత్, బాబు, కమల్, శ్రీకాంత్ పాల్గొన్నారు. అలాగే, పట్టభద్రుల ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ నెల 27న జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యం ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, మాజీ సర్పంచ్ రత్నాకర్‌రావు, బొట్ల పవన్, క్లస్టర్ ఇన్‌చార్జీలు గందె శ్రీనివాస్‌గుప్తా, కోటిలింగాచారి, భట్టు సాంబయ్య, మోహన్‌రెడ్డి, కందకట్ల రమేశ్ పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి యువకుడి మృతి

వర్ధన్నపేట, మే 19 : ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మృతి చెందిన ఘటన వర్ధన్నపేట పరిధిలోని డీసీతండా శివారులో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. డీసీ తండాకు చెందిన ఆంగోత్ రవి కుమారుడు వాసు(23) తండా సమీపంలోని వ్యవసాయ పొలాన్ని దుక్కి చేసేందుకు ట్రాక్టర్‌పై వెళ్లాడు. పొలం దున్నుతున్న క్రమంలో ట్రాక్టర్ ఇంజిన్ తిరగబడడంతో వాసు కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. చుట్టుపక్కల రైతులు అతడిని వర్ధన్నపేట ప్రభుత్వ దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. వాసు తండ్రి రవి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

గాయపడిన వ్యక్తి..

మధుకర్(ఫైల్)

కమలాపూర్, మే 19: మండలంలోని కన్నూరుకు చెందిన నాగపూరి మధుకర్ గౌడ్(38) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతూ మృతి చెందినట్లు ఆదివారం గ్రామస్తులు తెలిపారు. మధుకర్ ఏప్రిల్ 24న మర్రిపెల్లిగూడెంలో ఎల్లమ్మ బోనాల పండుగకు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఢీకొని తీవ్రగాయాల పాలయ్యాడు. చికిత్స కోసం హనుమకొండలో ఓ దవాఖానకు తరలించగా వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. ఈ క్రమంలో చికిత్సపొందుతూ మృతిచెందాడు. అతడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.

యువకుడి ఆత్మహత్య

కాజీపేట, మే 19 : పెళ్లి కావడం లేదని మనస్తాపంతో ఓ యువకుడు ఇంటి సమీపంలోని చెట్టుకు ఉరేసుకున్న ఘటన కాజీపేట పట్టణం తిలక్‌నగర్‌లో ఆదివారం జరిగింది. సీఐ సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. స్థానికంగా అద్దె ఇంట్లో నివసిస్తున్న సింగారపు రాజశేఖర్(30) తల్లిదండ్రులు పన్నెండేళ్ల క్రితం మృతిచెందారు. ఆటో నడుపుకుంటూ ఒంటరిగా జీవిస్తున్నాడు. తన అక్క సింగారపు రాధిక ఇంటికి వెళ్లి తనకు పెళ్లి కావడం లేదని బాధ పడేవాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం తన ఇంటి సమీపంలో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి అక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్ట్‌మార్టం తర్వాత మృతదేహాన్ని అప్పగించారు.

ఉరేసుకొని గర్భిణి..

పరకాల, మే 19 : కుటుంబ కలహాలతో గర్భిణి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని పోచారంలో ఆదివారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జూపాక ప్రశాంత్‌తో శాయంపేట మండలం ప్రగతిసింగారానికి చెందిన జ్యోతి (24)కి రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. రూ.3.5లక్షలు కట్నంగా ఇవ్వగా, జల్సాలకు అలవాటు పడిన అతడు అదనపు కట్నం కోసం తల్లిదండ్రులు అహల్య, రవితో కలిసి జ్యోతిని వేధించేవాడు. కల్యాణ లక్ష్మి పథకంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అందించిన రూ.లక్ష కూడా ఇవ్వాలని వేధించాడు. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీలు కూడా జరిగాయి. శనివారం రాత్రి కుటుంబ సభ్యులతో మళ్లీ గొడవ జరిగింది. ఆదివారం ఉదయం పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ జరుగుతుందనే మనస్తాపంతో జ్యోతి ఇంట్లోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కాగా, మృతురాలికి ఏడాది పాప ఉండగా, ప్రస్తుతం గర్భిణి. ఘటనా స్థలాన్ని ఏసీపీ కిశోర్‌కుమార్, సీఐ రవిరాజు పరిశీలించి, వివరాలను నమోదు చేసుకున్నారు.

బాలికలతో వ్యభిచారం

నయీంనగర్, మే19: అభయం శుభం తెలియని బాలికలను చదివించి ప్రయోజకులను చేయాల్సి ఉండగా, వారితో వ్యభిచారం చేయిస్తూ డబ్బులు సంపాదిస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని ఓ గ్రామంలో బాలికలతో వ్యభిచారం చేయిస్తున్నారని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు చైల్డ్‌లైన్ వెల్ఫేర్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. మైనర్లను హోమ్‌కు తరలించారు. అమ్మాయిలతో వ్యభిచారం చేయించకుండా చదివిస్తామని పెద్ద మనుషుల సమక్షంలో తల్లిదండ్రులతో హామీపత్రం రాయించారు. కానీ ఇప్పుడు మళ్లీ వ్యభిచారం చేయిస్తున్నట్లు తెలిసింది.

రెండు రేషన్ షాపులు సీజ్

శాయంపేట, మే 19 : మండలంలోని కాట్రపల్లిలో రెండు రేషన్ షాపులను విజిలెన్స్ అధికారులు ఆదివారం సీజ్ చేశారు. విజిలెన్స్ సీఐ రాకేశ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి, షాపులో 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం తేడా వచ్చినట్లు గుర్తించారు. ఇదే రేషన్ డీలర్ ఇన్‌చార్జిగా ఉన్న నేరెడుపల్లి షాప్‌లోనూ దాడులు నిర్వహించారు. అక్కడ 17 క్వింటాళ్ల బియ్యం అధికంగా స్టాక్ ఉన్నట్లు తేల్చారు. దీంతో రెండు షాపులను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. డీలర్‌కు రూ.1.83లక్షల జరిమానా విధించినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. కాట్రపల్లి, నేరెడుపల్లి రేషన్ షాపుల నిర్వహణను కొప్పుల డీలర్‌కు అప్పగించినట్లు పేర్కొన్నారు.

అకాల వర్షం.. పాకాల రైతుల ఆగమాగం

అశోక్‌నగర్‌లో ధాన్యంపై పరదాలు కప్పిన రైతులు

ఖానాపురం, మే 19: అకాల వర్షాలతో పాకాల ఆయకట్టు రైతులు ఆగమాగం అవుతున్నారు. ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురవడంతో అశోక్‌నగర్, అయోధ్యనగర్‌లో ధాన్యం ఆరబోసుకున్న రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. పరదాలు సరిపోక కొంత, ఈదురుగాలులకు పరదాలు కప్పుకునే అవకాశం లేక మరి కొంత ధాన్యం తడిసిముద్దయింది. మరోపక్క కాంటాలై బస్తాల్లో నింపిన ధాన్యం లారీల కొరతతో కొనుగోలు కేంద్రాల్లో ఉండడంతో తడిసిపోయింది. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో మిల్లర్లు కొర్రీలు పెడుతున్నారు. మిల్లర్లు 40 కిలోలకు 4 కిలోలు కోత విధిస్తున్నట్లు రైతులు వాపోతున్నారు.

నేటి గ్రీవెన్స్ రద్దు

ఖిలావరంగల్/వరంగల్, మే 19 : వరంగల్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించనున్న గ్రీవెన్స్ సెల్‌ను రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. పరిపాలనా పరమైన కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నామని, ఫిర్యాదులతో కలెక్టరేట్‌కు రావొద్దని ఆమె కోరారు. అలాగే, మహా నగర పాలక సంస్థ కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్ సెల్ కార్యక్రమాన్ని కూడా రద్దు చేస్తున్నట్లు గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే ఒక ప్రకటనలో తెలిపారు.

22న అవగాహన సదస్సు

హనుమకొండ, మే 19: అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా 'జీవవైవిధ్య సంరక్షణ ప్రణాళికలో భాగస్వాములమవుదాం' అంశంపై ఈ నెల 22న అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు, పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక అధ్యక్షుడు కాజీపేట పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి టీ శ్రవణ్‌కుమార్ తెలిపారు. హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లోని డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సదస్సు ఉంటుందని పేర్కొన్నారు. కాగా, ఉదయం 7 నుంచి సాయంత్రం 7 గంటల వరకు ప్రకృతిమిత్ర, సేంద్రియసాగు, పండ్లు, సిరిధాన్యాల ఉత్పత్తుల ప్రదర్శన విక్రయ మేళా ఉంటుందని వివరించారు.

మోదీ ఉద్యోగాలు కాదు.. ఉపాధి కల్పిస్తామన్నారు

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఆ పార్టీ వారే సపోర్ట్ చేయరు
- 'మీట్ ద ప్రెస్'లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

మాట్లాడుతున్న గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, మే 19: మోదీ ఉద్యోగాలు ఇస్తామని చెప్పలేదని, ఉపాధి కల్పిస్తామని చెప్పారని నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్‌లో మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ కోచ్ ఫ్యాక్టరీ, వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ తీసుకురాలేదని, కోచ్ ఫ్యాక్టరీని పంజాబ్‌కు తరలించిందన్నారు. మోదీ పేదలకు ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ.5లక్షల వరకు ఉచిత వైద్యాన్ని అందిస్తుందన్నారు. బీజేపీని ప్రజలు ఆదరిస్తున్నారని, రాబోయేది బీజేపీ ప్రభుత్వమని అన్నారు. ఎన్నికల తర్వాత రాజకీయ పునర్వ్యవస్థీకరణ జరగనుందని చెప్పారు. పార్లమెంట్‌లో 150 మంది ఎస్సీ, ఎస్టీలు ఉన్నారని, అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వని కాంగ్రెస్ రిజర్వేషన్లు మారుస్తామని దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి వాళ్లే సపోర్ట్ చేయరని చెప్పారు. జాయింట్ కిల్లర్స్‌కు గ్రాడ్యుయేట్లు తగిన బుద్ధి చెబుతారని, నా బలం, బలగం నా కార్యకర్తలు వాళ్లే గెలిపిస్తారని తెలిపారు.

పైపుల చోరీపై విచారణ

పోచమ్మమైదాన్, మే 19: వరంగల్ కొత్తవాడలోని లూయీస్ ఆదర్శ అంధుల పాఠశాల వద్ద రోడ్డుపై ఉన్న పైపులను చోరీ చేసిన కేసులో బల్దియా జవాన్లను మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం విచారించారు. ఓ ప్రైవేట్ కంపెనీకి చెందిన రెండు పైపులను బల్దియా జవాన్లు శ్రవణ్, హుస్సేన్, ట్రాక్టర్ డ్రైవర్ గణేశ్ దొంగిలించిన ఘటనపై శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎల్లస్వామి శనివారం రాత్రి మట్టెవాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు ముగ్గురిని అదుపులో తీసుకుని క్షుణ్ణంగా విచారించినట్లు తెలుస్తున్నది. కాగా, ఈ పైపులు జియో కంపెనీకి చెందినవిగా నిర్ధారించినట్లు సమాచారం. ఈ పైపుల చోరీపై సోమవారం పూర్తిస్థాయిలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

వృద్ధుడిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న స్థానికులు

తప్పిపోయిన వృద్ధుడి అప్పగింత

గిర్మాజీపేట, మే 19 : బట్టలబజార్‌లో తప్పిపోయిన వృద్ధుడిని స్థానికులు శనివారం రాత్రి అతడి కుటుంబ సభ్యులకు అప్పగించారు. శివనగర్‌కు చెందిన ఏదునూరి మల్లయ్య బట్టలబజార్‌కు వచ్చాడు. తిరిగి ఇంటికి ఎలా వెళ్లాలో తెలియక రాత్రి వరకు అక్కడే ఉండడంతో స్థానికులు గమనించి ఆరా తీశారు. కానీ, మల్లయ్య సరైన సమాధానం చెప్పలేదు. అప్పటికే మల్లయ్య కుటుంబ సభ్యులు సామాజిక మాధ్యమాల్లో వృద్ధుడు కనిపించడం లేదని పోస్టు చేశారు. దీంతో స్థానికులు అతడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మల్లయ్యను రామన్నపేట గాంధీబొమ్మ వద్ద వారికి అప్పగించారు. భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అడవి పిల్లులను చంపిన వేటగాళ్లు

శాయంపేట, మే 19 : అడవి పిల్లులను చంపిన వేటగాళ్లను ఫారెస్ట్ అధికారులు ఆదివారం పట్టుకున్నారు. మండల కేంద్రంలోని వైన్స్ షాపు ముందు అడవి పిల్లుల మాంసంతో ఇద్దరు ఉన్నట్లు సమాచారం రావడంతో వెళ్లి విచారించినట్లు వైల్డ్ లైఫ్ సొసైటీ బాధ్యుడు సునీల్ తెలిపారు. శాయంపేట మచ్చర్లయ్య గుట్ట ప్రాంతంలో రెండు అడవి పిల్లులను వేట కుక్కలతో చంపిన మాంసాన్ని గుర్తించి, ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. దీంతో వేటగాళ్లు మైలారం మీదుగా కొప్పులకు పారిపోవడంతో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రతన్‌లాల్‌తో కలిసి కొప్పులకు వెళ్లి వారిని పట్టుకున్నారు. అంబాలకు చెందిన వేటగాళ్లు అంకూస్, భాస్కర్‌లను విచారించినట్లు చెప్పారు. అడవి పిల్లులను చంపడం నేరమని ఫారెస్ట్ రేంజర్ సమక్షంలో ఇద్దరు వేటగాళ్లను అరెస్ట్ చేయనున్నట్లు సునీల్ తెలిపారు.

30 గొర్రెల మృతి

ఐనవోలు, మే 19: వనమాలకనపర్తిలో 30 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. బాధితులు జన్నులు సమ్మయ్య, రవి, అశోక్, సారయ్య, ప్రశాంత్ కథనం ప్రకారం.. ఆదివారం 500 గొర్రెలను మేత కోసం తీసుకెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చిన 28 గొర్రెలు, రెండు మేకలు మృత్యువాత పడ్డాయి. సుమారు రూ. 5 లక్షల నష్టం జరిగిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

సీసీ రోడ్డు ఆక్రమణ

చెన్నారావుపేట, మే 19: పాపయ్యపేటలోని విశ్వప్రగతి పాఠశాల పరిసరాల్లో ఉన్న తండా వాసులు 30 ఏళ్లుగా నడుస్తున్న రోడ్డును కొందరు వ్యక్తులు ఆక్రమించారు. రెండేళ్ల క్రితం ప్రభుత్వం సీసీరోడ్డు నిర్మాణం కూడా చేసింది. అయినా సదరు వ్యక్తులు ఆ స్థలం తమదేనంటూ ఆక్రమించుకున్నారని తండా వాసులు వాపోతున్నారు. రోడ్డును పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

అందుబాటులోకి దామెర తహసీల్దార్ కార్యాలయం

కొత్తగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయం

దామెర, మే 19 : గత ప్రభుత్వం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయ భవనం సోమవారం నుంచి ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఇన్నాళ్లు పీహెచ్‌సీ భవనంలో కొనసాగగా ఫైళ్లు, సామగ్రిని ఆదివారం నూతన కార్యాలయానికి సిబ్బంది తరలించారు. గత ప్రభుత్వం రూ.1.20కోట్లతో ఆధునిక హంగులతో ఈ భవనాన్ని నిర్మించగా అప్పటి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. కొన్ని నెలలుగా కరెంటు సౌకర్యం లేకపోవడంతో అందుబాటులోకి రాలేదు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం నుంచి 14 గ్రామాల ప్రజలు నూతన కార్యాలయానికి రావాలని తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి కోరారు.

ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

వరంగల్ ఆర్వో ప్రావీణ్య

ఖిలావరంగల్, మే 19: వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గం శాసన మండలి ఉప ఎన్నిక ఈ నెల 27న జరుగనున్న నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఎల్బీ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు డీఆర్వో పీ ప్రావీణ్య ఆదివారం తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తున్న చేసుకున్న ఉద్యోగులు ఈ నెల 21 నుంచి 24 వరకు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వినియోగించుకోవాలని కోరారు.

స్ట్రాంగ్ రూంల పరిశీలన

రిజిస్టర్‌లో సంతకం చేస్తున్న కమిషనర్

కాశీబుగ్గ, మే 19: సాధారణ తనిఖీల్లో భాగంగా వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలోని ఈవీఎంల స్ట్రాంగ్ రూంలను జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఆదివారం పరిశీలించారు. వరంగల్ తూర్పు అసెంబ్లీ సెగ్మెంట్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవీఎంలు, వీవీప్యాట్స్ భద్రపర్చిన స్ట్రాంగ్‌రూంలను పరిశీలించి భద్రతా ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, సీసీ కెమెరాల పర్యవేక్షణపై కమిషనర్ ఆరా తీశారు. ఆమె వెం